విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 20 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఆశలపై నీళ్లు!

- కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్
- అమెరికా ఆంక్షలపై తల్లిదండ్రుల్లో ఆందోళన
- జిల్లా వాసుల్లో కలవరం

విశాలాంధ్ర-భీమవరం టౌన్: అగ్రరాజ్యం అమెరికా వెళ్లాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలపై ట్రంప్ సర్కార్ నీళ్లు చల్లుతున్నది. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలతో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అమెరికా వెళ్లాలని ప్రతి ఒక్కరూ లక్ష్యంగా పెట్టుకుని చదువుతుంటారు. ఉన్నత చదువుల కోసం వెళ్లి అక్కడే ఉద్యోగాల కోసం ప్రయత్నించి స్థిరపడాలని ఆశపడతారు. ప్రస్తుతం అలాంటి వారి మనసులలో అలజడి మొదలైంది. దీనికంతటికీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కారణం.ట్రంప్ ఇతర దేశాల నుంచి ఉన్నత చదువులు ఉద్యోగాల కోసం వచ్చేవారికి అమెరికా ప్రవేశం విషయంలో పలు నిబంధనలు విధిస్తున్నారు. ఇదే అంశంపై పలు జాతీయ, అంతర్జాతీయ మీడియాలోనూ వార్తలు వస్తుండడంతో పశ్చిమగోదావరి జిల్లా వాసులలో కలవరం మొదలైంది.బి.ఈ,బీటెక్ లాంటి చదువులు చదివి పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో



ఎం.ఎస్.లాంటి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లేందుకు చాలామంది విద్యార్థులు, యువత ఆసక్తి కనబరుస్తుంటారు. అక్కడికి వెళ్ళిన వారు తమ ▶మిగతా 2లో..

ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర

స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - ఉండ్రాజవరం : స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు కాబోతున్న సందర్భంగా ప్రజల భాగస్వామ్యంతో దేశం వికసిత్ భారత్ కావాలని, రాష్ట్రం స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మారాలని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.శనివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలుచేస్తూ మరోవైపు పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ఆంధ్రప్రదేశ్ ను కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఈ- వ్యర్థాలను సరైన రీతిలో తొలగించకపోతే వాటి నుంచి వెలువడే లెడ్ వంటి రసాయనాలు ద్వారా ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో ఈ-వ్యర్థాల పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతోనే ▶మిగతా 2లో..

ఈ-పోస్‌తో డిజిటల్ వసూళ్ళు

- జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు
- డిజిటల్ సేవలు ప్రారంభించేందుకు కార్యాచరణ : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పన్నుల వసూళ్లను (ఆశీలు) ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో చేపట్టేందుకు పైలట్ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్‌బిఐ సేల్స్ ఎగ్జిక్యూటివ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ల ఆధ్వ ర్యంలో నిర్వహించే చెక్ పోస్ట్ వద్ద "ఈ పోస " యంత్రాలను ఏర్పాటు చేసి ఆశీలు వసూళ్లు పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం అన్ని చెక్ పోస్ట్ ల వద్ద తగిన సంఖ్యలో ఆయా ఈ పోస్ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 ఏ ఎమ్ సీ చెక్ పోస్టుల వద్ద సెస్ వసూళ్లను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పేమెంట్ ప్రక్రియను చేపట్టి ఒకే సారి ప్రారంభిం చాల్సి ఉంటుంద న్నారు. రాష్ట్రంలోనే ఈ తరహాలో తొలి సారిగా మన జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ప్రప్రథమంగా ప్రారంభించుకు,

వీటి ఫలితాలు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకోనున్నట్టు వెల్లడించారు. ఆర్థిక పరమైన లావాదేవీల్లో అక్రమాలకు అవకాశం లేకుండా ఈమేరకు ప్రతిపాదన చేసినట్టు కలెక్టర్ తెలియ చేశారు. అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బిక్కవోలు చెక్ పోస్ట్‌వద్ద, ▶మిగతా 2లో..

ఆగిరిపల్లిలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

- పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి
- రహదారిపై వ్యర్థాలను తొలగింపు
- చెత్తను రోడ్లపై వేయవద్దని దుకాణదారులకు మంత్రి హితవు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మూడవ శనివారం సందర్భంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి చెత్తను ట్రాక్టర్ పై వేశారు. రోడ్లపై ప్లాస్టిక్ సంచులను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం ఒక కొత్త ఆలోచనతో స్వచ్ఛందంగా కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర, ▶మిగతా 2లో..

స్వర్ణాంధ్రలో భాగస్వాములుకండి

విశాలాంధ్ర-ఏలూరు: "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం" లో భాగంగా మూడవ శనివారం ఏలూరు కృష్ణా కాలువలో గట్లపై విస్తృతంగా శ్రమదానం నిర్వహించారు. కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ , జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి స్వయంగా పాల్గొని శ్రమదానం నిర్వ హించారు. వీరితోపాటు నగర పాలక సంస్థ కో-ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్ పెదబాబు, డీఆర్వో వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, నగరపాలక సంస్థ కమిషనర్ భాను ప్రతాప్, డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, డిఎస్ఓ ప్రతాపరెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, కలెక్టరేట్ ఏవో నాంచా రయ్య, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్ , రెవెన్యూ అధికారులు, ▶మిగతా 2లో..

పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం

విశాలాంధ్ర- ఉంగుటూరు: పరిసరాల పరిశుభ్రతలో ప్రజలంతా ఉంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చునని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శని వారం ఉంగు టూరు మండలం

కాగుపాడు గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలతో కలిసి పరిసరాల స్వచ్ఛత, పరిశుభ్రతగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ... స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా పంచాయతీ వారు ఇచ్చిన డస్ట్ బిన్ లో వేరువేరుగా వేయాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - గణపవరం: స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని గణపవరం తహసిల్దార్ వై కె వి.అప్పారావు

అన్నారు. శనివారం గణపవరం గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ మూరా అలంకారం అధ్యక్షతన " స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గణపవరం ఎంపీడీవో ఆర్. బేబీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వేస్ట్ పైన అవగాహన కల్పించారు. ఈ వ్యర్థాలు వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పల్లి వెంకట సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి దార్ల శివ రామ ప్రసాద్ గ్రేడ్1, కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో దాతల భాగస్వామ్యం అభినందనీయం

విశాలాంధ్ర- ఉంగుటూరు : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజలు, దాతలు భాగస్వాములైతే అభివృద్ధి చెందుతుందని, దీనికి నిదర్శనం కాగుపాడు గ్రామమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం కాగుపాడు గ్రామంలో పలు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కలిసి ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.23 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. టీడీపీ నాయకులు కడియాల రవి శంకర్ ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో నిర్మించిన సాయి బాబా గుడి, ఎస్సీ, బిసి కమ్యూనిటీ భవనాలకు నూతనంగా నిర్మించిన షెడ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ.. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కడియాల రవిశంకర్, మండల టీడీపీ అధ్యక్షులు పాతూరి విజయ్‌కుమార్, మండల జనసేన అధ్యక్షులు పంది రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

భాగస్వాములుకండి

(1వ పేజీ తరువాయి)

సిబ్బంది, పోలీస్ అధికారులు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, స్మార్ట్ సిటీ అధికారులు సమిష్టిగా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తదితరులు కృష్ణాకాలువ గట్లపై, కాలువలోవున్న వ్యర్థపదార్థాలను స్వయంగా తీసి మున్సిపల్ ట్రాక్టర్‌లో వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్ర మంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో కొంత అవగాహన కలుగుతుంద న్నారు. రోజు వారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించాలని కోరారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పౌరుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతోందన్నారు. పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు నని తెలిపారు. ఏలూరు నగరాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఏలూరులోని చారిత్రాత్మక కాలువల్లో ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను తొలగించి వాటిని మళ్లీ జీవంతో నింపి, శుభ్రమైన, సుందరమైన ఆహ్లాదకర ప్రదేశాలుగా మార్చుచేయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు.

ఆగిరిపల్లిలో స్వచ్ఛాంధ్ర

(1వ పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ప్రతి ఇంటికి స్వచ్ఛ తాగునీరు మౌలిక సదుపాయాలకు కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున పలు శాఖల ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వసూళ్లు (1వ పేజీ తరువాయి)

రాజమండ్రి పరిధిలోని కాతేరు, కొవ్వూరు ఏఎంసి పరిధిలోని కొవ్వూరు, సీతంపేట చెక్ పోస్టులు, గోపాలపురం ఏ ఎమ్ సి పరిధిలోని యర్నగూడెం, గోపాలపురం , నల్లజర్ల చెక్ పోస్ట్ లు, నిడదవోలు ఏ ఏం సి పరిధిలోని పెరవలి , నిడదవోలు చెక్ పోస్ట్ లు వద్ద, రాజానగరం ఏ.ఎమ్.సి కి చెందిన రాజానగరం , సీతానగరం , కోరుకొండ చెక్ పోస్ట్ ల వద్ద ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి మార్కెటింగ్, ఎం. సునీల్ వినయ్, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్, ఎస్బిఐ జోనల్ సేల్స్ మేనేజర్ ఎన్.రాజేశ్ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర (1వ పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందని, తద్వారా ఈ-వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలందరూ తమ పరిధిలోని మున్సిపల్, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఈ-వేస్ట్ సేకరణ కియోస్క్ లకు అందజేయాలన్నారు.

ఈ విషయాన్ని ప్రజలు ప్రతి ఒక్కరికి తెలిపి స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫౌల్ట్రీ ఫెడరేషన్ అధ్య క్షులు కోమట్లపల్లి వెంకట సుబ్బారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో కె. ఆంజనేయ శర్మ, తహసిల్దార్ పి.ఎన్.డి వి. ప్రసాద్, సర్పంచ్ చీపుళ్ళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆశలపై నీళ్లు (1వ పేజీ తరువాయి)

చదువులు పూర్తయిన తర్వాత మూడేళ్ల పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వెతుక్కునేం దుకు ఇదివరకు అవకాశం ఉండేది. అలాంటి అవకాశాన్ని రద్దు చేసేందుకు ట్రంప్ సర్కార్ బిల్లు ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతుంది. దీంతో ఇప్పటికే అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులు ట్రంప్ ఆంక్షలతో ఇబ్బంది పడే పరిస్థితులు వచ్చాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పార్ట్ టైం జాబ్ చేస్తూ ఎం.ఎస్. చదవాలనే వారికి ఇక ఎంత మాత్రం అవకాశం ఇచ్చేది లేదని స్పష్టం చేస్తుంది. దీంతో పశ్చిమగోదావరి జిల్లా నుండి వెళ్లిన చాలామంది విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందనే అభిప్రాయాలు తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు.

కరిగిపోతున్న కలలు

అమెరికా ఆంక్షలపై పశ్చిమగోదావరి జిల్లా వాసులు కలవర పడుతున్నారు. వందలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి అక్కడి ఉపాధి అవకాశాలు వెతుక్కునే పనిలో ఉన్నారు. అలాంటి వారందరిలోనూ ప్రస్తుత పరిస్థితులలో కలవరం మొదలైంది. ప్రస్తుతం ఉన్న ఓ.పి.టి. రద్దు అంశాన్ని అమెరికా కాంగ్రెస్ సభలో ప్రవేశపెట్టి బిల్లును ఆమోదింపజేసే ప్రయత్నంలో అధ్యక్షులు ట్రంప్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారంతో జిల్లా వాసులలో ఆందోళన మొదలైంది. ఇప్పటికే అక్కడ విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లే విద్యార్థులు పి.జి.అనంతరం ఓ.పి.టి పేరిట మూడేళ్ల పాటు అక్కడే ఉండి ఈ వ్యవధిలోనే ఉపాధి అవకాశాలను వెతుక్కుని అక్కడ స్థిరపడేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ బిల్లు ఆమోదమైతే ఇలాంటి వారు భారతదేశానికి తిరిగి రావాల్సి ఉంటుంది. ఇక వీసా నిబంధనలు కూడా కఠిన తరం చేయడంతో అమెరికా ఆశలు నెరవేరేలా లేవని తల్లిదండ్రులు ఆలోచనలో పడ్డారు. భవిష్యత్తులో హెచ్.1.బి.వీసాలు రావడం కూడా కష్టంగా మారుతుంది అనే భావన వ్యక్తం అవుతుంది. మరోవైపు ఇండియాలో ఏ.ఐ.లో అవకాశాలు భారీగా ఉండబోతున్నా యన్న సంకేతాలు విద్యార్థులకు ఊరట కలిగిస్తున్నాయి. అయినా అమెరికా వెళ్లాలన్న మధ్య తరగతి కుటుంబాలలోని విద్యార్థుల కలలు నెరవేరేలా కనిపించడం లేదు.

పౌష్టికాహార లోపంపై అవగాహన

విశాలాంధ్ర - పాలకోడేరు : పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా పాలకోడేరు మండలం వేండ్ర అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సిబ్బందిచే శనివారం తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ

పోషకాహార లోపం గల పిల్లలకు ఏ విధమైన ఆహారం పెట్టాలి, ఎన్నిసార్లు పెట్టాలి, ఎలా పెట్టాలి అదేవిధంగా తల్లులు వారి పిల్లలకి పెట్టే ఆహార పద్ధతి గురించి, పిల్లలకు ఇంట్లో తయారు చేసుకునే పోషకాలతో కూడిన అనుబంధ ఆహారం గురించి వివరించారు. తదనంతరం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా తల్లులందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదలి నాగేశ్వరి, అంగన్వాడి టీచర్లు మల్లిక, పద్మ, కమల, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కూటమి నాయకులలో భేదాభిప్రాయాలు లేవు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలానికి చెందిన ఇరువురు తెలుగుదేశం నాయకులపై బిజెపి నాయకులు చేసిన విమర్శలలో వాస్తవాలు లేవని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ధర్మాజీ గూడెంలో జరిగిన టిడిపి సమావేశంలో నాయకులు మాట్లా డారు. కూటమిగా ఉన్న మూడు పార్టీ నాయకుల మధ్య

చింతలపూడి నియోజక వర్గంలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. బిజెపి నాయకులు చేసిన ఆరోపణలపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంఘటనలపై ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. కూటమి నాయకులలో ఐకమత్యం ఉందని కొన్ని సంఘటనలలో సమస్యలు ఏర్పడినప్పటికీ కలిసి పరిష్కరించు కోవలసిన అవసరం ఉందని అన్నారు. టిడిపి సమావేశంలో ధర్మాజీ గూడెం పార్టీ అధ్యక్షులు పాతూరి. శ్రీనివాస్ (స్వామి) అధ్యక్షత వహించారు. సమావేశంలో నీటి సంఘ అధ్యక్షులు మోరంపూడి.ప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె.శ్రీను, తెలుగుదేశం బీసీ సంఘ జిల్లా నాయకులు చెరువుగట్టు. రామ్మోహన్‌రావు,దాస్, సాయి,సంగీత తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించడంలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తహసిల్దార్ ప్రసాద్ కోరారు. స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ జవాన్ కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వ కార్యాల యాలలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ కార్యక్ర

మంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. సింగ గూడెంలో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని తెలిపారు. వినియోగించని ఎలక్ట్రికల్ వస్తువులను భూమిలో పాతి పెట్టాలని తెలిపారు. గ్రామాలలో,ప్రతి నివాసంలో పరిశుభ్రత లేకపోతే వ్యాధులు ప్రబలుతాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.

తడి చెత్త నుండి వర్మీ కంపోస్ట్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక 14వ వార్డు బీఆర్ మార్కెట్ లో ఏర్పాటుచేసిన కంపోస్ట్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ తయారీ మంచి కార్యక్రమమని,దీని నిర్వహణను ఒక క్రమ పద్ధతిలో సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కంపోస్ట్ అమ్మడం ద్వారా కూడా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్,శాసనసభ్యులు కంపోస్ట్ యూనిట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ సునీల్ కుమార్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లు తొలగించడం దారుణం - సీపీఐ

విశాలాంధ్ర -భీమవరం: పాలకోడేరు మండలం పాలకోడేరుపుంతలో సంవత్సరాల తరబడి నివసిస్తున్న పేదల ఇళ్లను పోలీసు బందోబస్తు మధ్య బుల్డోజర్, జెసిబిలతో తొలగించడం దారుణమని భీమవరం ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగారావు విమర్శించారు. సీపీఐ పాలకోడేరు మండల నాయకులు వై.వి.ఆనంద్, ఎం.లక్ష్మీపతి తదితరులతో కలిసి ఆయన భీమవరం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వ చర్యలను ఖండించారు. భీమవరం పట్టణంతో పాటు జిల్లాలోని ముఖ్య కూడళ్లలో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు పెత్తందారుల చేతుల్లో ఉన్నాయని వారి ఆక్రమణలను తొలగించగలరా అని చెల్లబోయిన సవాలు చేశారు. పాలకోడేరుపుంతలో ఇళ్ల తొలగింపు, పోలీసు దాడిలో మహిళలు, వృద్ధులు, పిల్లలు కూడా దెబ్బలు తగిలి బలి అవుతున్నారని ఆయన అన్నారు పుంత పొడవునా సుమారు అరెకరం వెడల్పున పోరంబోకు భూమి ఆక్రమణకు గురైందని పెత్తందారుల పొలాల్లో కలిపేసుకున్నారని వారి జోలికి వెళ్లడానికి అధికారులకు దమ్ముందా అని చెల్లబోయిన ప్రశ్నించారు.

పోతిరెడ్డిపల్లి పిఎసిఎస్ నుంచి రూ.3.10 లక్షల పరిహారం అందజేత

విశాలాంధ్ర-నూజివీడు : పోతురెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం నుంచి ఇటీవల మృతి చెందిన పరపతి సంఘం సభ్యులు తాళం భాస్కరరావు సతీమణి తాళం జగదీశ్వరికి మూడు లక్షల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

సంఘ సభ్యులుగా ఉన్న తాళం భాస్కరరావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా భార్య జగదీశ్వరికి జనతా ఇన్సూరెన్స్ నుంచి లక్ష రూపాయలు ,ఎల్ఐసి నుంచి 2 లక్షల రూపాయలు, జిల్లా సహకార బ్యాంకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం10000 రూపాయలు శనివారం నాడు సంఘ కార్యాలయంలో మాజీ బ్యాంకు డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు, సొసైటీమాజీ ఉపాధ్యక్షులు అక్కినేని బెనర్జీ,మాజీ సర్పంచ్ అక్కినేని చందు,కేడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ అక్కినేని రాజా,పిఎసిఎస్ కార్యదర్శి అక్కినేని శివప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మడుపల్లి నాగేందర్ రావు ,మందపాటి తిరుపతిరావు, పంచాయతీ సభ్యులు,నీటి సంఘం అధ్యక్షులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పేద, బలహీన వర్గాల పిల్లలకు 25% సీట్లు

విశాలాంధ్ర -భీమవరం టౌన్: 2025-26 విద్యా సంవత్సరానికి అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, బలహీన వర్గాల పిల్లలకు 1వ క్లాసులో 25% సీట్లు కేటాయించేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యామ్ సుందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.5 సంవత్సరాలు నిండిన పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ఏప్రియల్ 28వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, నిబంధనల మేరకు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు తల్లిదండ్రుల ఆధార్, ఓటర్ ఐడి, రేషన్, జాబ్ కార్డు, విద్యుత్ బిల్లు ఏదో ఒకటి సమర్పించాలని, పిల్లల పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీసి శ్యాంసుందర్ ఆ ప్రకటనలో కోరారు.

నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం పెదనిండ్రకొలను గ్రామంలో 2018-19 సంవత్సరంలో పంపిణీ చేసిన లబ్ధిదారులకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోకుండా గ్రామంలో నాగిరెడ్డి మంచి నీటి చెరువు గట్టుపై ఆక్రమణదారులుగా ఉన్నటువంటి 13 మంది లబ్ధి దారులకు వారికి కేటాయించిన ప్లాట్లలో, స్థలాలను వారికి చూపించి అప్పగించారు.

ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు శనివారం ఉంగుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు చేతుల మీదుగా స్థలాలకు సంబంధించిన ఇళ్ల పట్టాలను అందజేశారు.

ఉగాది ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణరావు

విశాలాంధ్ర -భీమవరం: దేశ స్వాతంత్రోద్యమ సమరంలో కళాకారులు ప్రజలను చైతన్యం రగిల్చే కళారూపాల ద్వారా ఉద్యమించారని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంతి లక్ష్మణరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పశ్చిమగోదావరి జిల్లా పునర్ నిర్మాణ బాధ్యులు పుల ఖండం ఉగాది ప్రథమ వర్ధంతి సభను శనివారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఎం. సీతారాం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ ఆవిర్భావం నాటినుండి ప్రజా జానపద కళారూపాలు గ్రామీణ పల్లె సుద్దులు నాటకాలు నాటికలు హరికథలు బుర్రకథలు పాటలు యక్షగానాలువంటి కళారూపాలతో ప్రజల మధ్యకు వెళ్లి పని చేసిందని గుర్తు చేశారు. 1962లో జరిగిన జాతీయ మహాసభల్లో డాక్టర్ గరికపాటి రాజారావు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి నుండి జాతీయస్థాయి నాయకత్వం లోకి వెళ్లారని ఆనాటి నుండి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి ప్రధాన చైతన్యవంతులు చేయడానికి తీవ్రంగా కృషి చేసిందని ఆయన అన్నారు. ఉగాది లాంటి కళాకారులు స్థానికంగా అనేక ప్రాంతాల్లో ప్రజలను చైతన్యవంతం చేయడానికి తమ వంతు కృషి చేశారని కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అనే నినాదంతో ప్రజల మధ్యకు వెళ్లి ఎన్నో ప్రజా కళారూపాలు ప్రదర్శించడం ద్వారా ప్రజల్లో చైతన్య స్ఫూర్తి రగిలించారని ఆయన అన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజానాట్య మండలి పునర్నిర్మాణంనుండి రాత్రంతా పగలనకా ఎన్నో నాటికలు తయారుచేసి చేయించారని

ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఎదురైన వాటిని అధిగమించి కళారూపాలను తయారు చేయడంలో ఆయనకు ఆయనే సాటని అన్నారు. కళారంజిని అధ్యక్షులు జవ్వాది దాశరథి శ్రీనివాస్, ఫోకస్ అధ్యక్షులు గోన్నాబత్తుల మల్లేశ్వరరావు, అరసం జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు, మేకప్ మ్యాన్ పి.సూర్యచంద్రరావు, చప్పిడి శ్రీనివాసరావు ప్రజానాట్యమండలి మీడియా కన్వీనర్ ఎం.కుమార్ స్వామి, పి.శివరామకృష్ణ, పోశింశెట్టి మురళి, పులఖండం శివరామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఉగాది ఏ ఆశయం కోసం తన జీవితాన్ని అంకితం చేసాడో ఆయన ఆశయం నెరవేరటానికి కళాకారులందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా సభలో 2026 సంవత్సరంనుండి ఉగాది పేరిట రాష్ట్ర స్థాయి కళాకారులుగా అవార్డు ఇవ్వాలని అలాగే పోటీ కళా రూపాలు తయారు చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో సురేష్, అడ్వకేట్ మల్లుల శ్రీనివాసరావు, రిటైర్డు ఇంజనీర్ నాగిడి శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ చదివిన వారికి ఉద్యోగాలకు కొదవలేదు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పోలీ సెట్ - 2025 ఉచిత శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సును పూర్తి చేసినవారికి ఉద్యోగం గ్యారెంటీ ఉందని, ఎన్నో కంపెనీలు పాలిటెక్నిక్ చదివిన వారి కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు మంచి ప్యాకేజీలతో ముందుకు వస్తున్నాయని, ఇప్పటివరకు చాలామందికి ఉద్యోగ అవకాశాలను కల్పించినట్టు తెలిపారు. పాలిటెక్నిక్, ఐటిఐ కోర్సులు కాకుండా ఇతర కోర్సులలో చేరితే సర్టిఫికెట్లును మాత్రమే చూడగలుగు తున్నారని, ఉద్యోగ అవకాశాలు అంతంత మాత్రమే అని గ్రహించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలలో మెరుగైన సౌకర్యాలను కల్పించడంతోపాటు, ల్యాబ్ లను కూడా ఆధునికరించడం జరిగిందని, ల్యాబ్ లు శిక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి దేశానికి పెట్టనికోట అని, సాంకేతిక కోర్సులు అభ్యసించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఫణీంద్ర ప్రసాద్, ఇతర విభాగాల అధ్యాపకులు, ఎంట్రన్స్ టెస్ట్ కు హాజరయ్యే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏపిగుంట ఎంపిటిసి కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర-టి.నరసాపురం: ఇటీవల మృతి చెందిన శ్రీరామవరం గ్రామానికి చెందిన ఏపిగుంట ఎంపీటీసీ నులకని నరసింహారావు కుటుంబ సభ్యులను, ప్రమాదంలో మృతి చెందిన తిరుమల దేవి పేట గ్రామానికి చెందిన తోట లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం పరామర్శించారు. ముందుగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ శ్రీను రాజు, దాకారపు సూరిబాబు, కాల్నీడి సుబ్బారావు, కాల్నీడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

9474 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-ఏలూరు: రబీ 24-25లో దెందులూరు, పెదవేగి, పెదపాడు మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 21 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 16 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు పై తెలిపిన 3 మండల్లో 915 మంది రైతుల వద్ద నుండి 27.62 కోట్లు విలువ గల 9474.240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ పీఎస్ఆర్ మూర్తి తెలిపారు.అందులో సుమారుగా రూ. 5.71 కోట్లు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంక్ ఖాతాలో జమ చేయుట జరిగిందన్నారు. రైతులు వారు పండించిన ధాన్యము వర్షమునకు తడవకుండా కప్పుకోనుటుకు కావలసిన టార్పాలిన్లు రైతు సేవా కేంద్రముల వద్ద వ్యవసాయ శాఖ/ ధాన్యం కోనుగోలు సహాయక ఏజన్సీల వారి ద్వారా అందుబాటులో ఉంచడమైనదన్నారు.రైతుల వద్ద గల తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం రబీ 24-25 లో ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలియజేసారు.

తెలుగు జాతికే గర్వకారణం గౌతు లచ్ఛన్న

సర్ధార్ గౌతులచ్ఛన్నకు నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషిచేసిన చిరస్మరణీయుడు సర్ధార్ గౌతులచ్ఛన్న జీవితం నేటి యువతరానికి ఆదర్శమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.

సర్ధార్ గౌతులచ్ఛన్న వర్ధంతి సందర్భంగా శనివారం ఆగిరిపల్లి గ్రామంలో గౌతులచ్ఛన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్ధార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి గౌతులచ్ఛన్న అని పేర్కొన్నారు.గౌతులచ్ఛన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్ధార్ అని ఆయన పేర్కొన్నారు. రైతు బాంధవుడిగా, బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా గౌతులచ్ఛన్న నిలిచిపోయా రన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగిపోవడం వలన ప్రజారోగ్యాలకు భంగం కలిగేలా ఉందని, సంబంధిత అధికారులు దోమల పిచికారి చేయించి , దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆరోగ్యాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఏ వీధిలో చూసిన, రోడ్లపై చూసిన దోమలు ఎక్కువగా విజృంభిస్తున్నాయని, దోమలు కుట్టడం వలన శరీరంపై దద్దుర్లు కూడా వస్తున్నాయని, దోమల పిచికారి చేయించాలని ప్రజలు తెలుపుతున్నారు.

పిల్లల పెరుగుదలలో తల్లులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పిల్లల పర్యవేక్షణ పెరుగుదల గురించి తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య పేర్కొన్నారు. మండలంలో పొంగుటూరు సెక్టర్ రాజవరం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల వద్ద పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సూపర్వైజర్ అంబటి

సరస్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ తుక్కయ్య మాట్లాడుతూ గర్భిణీలు బిడ్డ పెరుగుదల పర్యవేక్షణ గురించి తెలుసుకోవాలని, పోషక ఆహారాలను తీసుకోవడం పట్ల ఆరోగ్యకరంగా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు లీలా కుమారి, అంజలి, ఎంఎల్హెచ్పిలు శ్రీలక్ష్మి, సంధ్య, హరిబాబు, ఏఎన్ఎంలు కృష్ణకుమారి, వెంకట కుమారి, మహిళ కార్యదర్శిలు స్పందన, వైశాలి, అపురూప, బి. బాబురావు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

సారథి సారథ్యంలో సమగ్ర అభివృద్ధి

విశాలాంధ్ర - చాట్రాయి: నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం పనిచేస్తూ నూజివీడు నియోజక వర్గ సమగ్రాభి వృద్ధికి అనునిత్యం పని చేస్తున్న సారథి కృషి మరువలేని

దని తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు కొనియాడారు. శుక్రవారం మంత్రి సారథి పుట్టినరోజు సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో ఆయనకు ఎదురేగి స్వాగతం పలికి కేక్ కట్ చేశారు. అనంతరం మోరంపూడి మాట్లాడుతూ. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సామాన్య ప్రజలకు అతి దగ్గరగా వుంటూ సరికొత్త చరిత్రను సృష్టిస్తున్న ఘనత మంత్రి సారథికే దక్కిందన్నారు. సీసీ రోడ్ల అభివృద్ధికి ,రహదారుల గుంతలు పూడ్చడానికి ప్రత్యేకమైన కృషిచేస్తున్నారని కొనియాడారు.

మే 10న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: న్యాయ సేవాధికార సంస్థ నూజివీడు ఆధ్వర్యంలో మే నెల పదవ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తు న్నట్లు నూజివీడు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగ శైలజ తెలిపారు. శనివారం జరిగిన పోలీస్ ఉన్నతాధి కారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సుముఖంగా ఉన్న కక్షిదారులు తమ న్యాయ

వాది ద్వారా ఇరు పార్టీలు హాజరు కావడం ద్వారా రాజీ కుదుర్చుకొని తద్వారా ఖర్చు సమయం ఆదా చేసుకోవచ్చు అన్నారు. ఈ లోక్ అదాలత్ లో రాజీకి వీలున్న అన్ని క్రిమినల్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ ఆక్సిడెంట్ కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదకాసిం, ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వి. వెంకటేశ్వరరావు, సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎం. శివ పార్వతి పాల్గొన్నారు.

ఎడ్ల బండిని ఢీకొన్న ద్విచక్ర వాహనం

-చికిత్స పొందుతూ ఒకరి మృతి

-మృతుని కుటుంబానికి సీపీఐ సానుభూతి

విశాలాంధ్ర - కుక్కునూరు: ఎడ్ల బండిని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. కుక్కునూరు మండలంలోని సీతారామనగరం గ్రామానికి చెందిన కొమ్ము నాగేశ్వరరావు (45) సారపాక లోని తమ బంధువుల ఇంటికి వెళ్లాడు. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో బూర్గంపాడు చెరువు సమీపంలో ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు నాగేశ్వరరావు తీవ్రంగా గాయ పడ్డాడు. క్షతగాత్రుడిని భద్రాచలం తరలించగా ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మృతునికి భార్య రాజేశ్వరి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సీపీఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల సీపీఐ సమితి కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, మడిపల్లి రమణయ్య, కాకాని నరసింహారావు, బి. వెంకటరావు తదితరులు ఉన్నారు.

ఈ-వ్యర్థాలతో గ్లోబల్ వార్మింగ్

జిల్లా కార్మిక శాఖాధికారి డాక్టర్ ఆకన లక్ష్మి

విశాలాంధ్ర -భీమవరం: విచ్చలవిడిగా పారవేస్తున్న ఎలక్ట్రానిక్ వ్యర్ధాలతో గ్లోబల్ వార్మింగ్ పొంచివుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలక్ట్రానిక్ వ్యర్ధాలను రీసైక్లింగ్ కేంద్రాలకు అందిస్తే గ్లోబల్ వార్మింగ్ నివారించడంతోపాటు ఆర్ధికంగా కూడా మేలు జరుగుతుందని జిల్లా కార్మిక శాఖాధికారి డాక్టర్ ఆకన లక్ష్మి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

భాగంగా భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈ-వేస్ట్ నిర్వహణపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ సౌజన్యంతో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ -వేస్టులో శరీరానికి హాని కలిగించే కాడ్మియం, ఇతర భార లోహాలతో పాటు వెండి బంగారం మొదలైన లోహాలు ఉంటాయని వాటిని తిరిగి ఉపయోగించే విధంగా చేయాలంటే అందరూ కూడా ఎలక్ట్రానిక్ వ్యర్ధాలను సరైన విధంగా కలెక్షన్ కేంద్రాల్లో ఇచ్చినట్లయితే వాటిని పునరుత్పాదక వనరులుగా వాడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడిన వారవుతారని తెలియజేసినారు. అదేవిధంగా వేసవి తీవ్రత దృష్ట్యా వర్తక సంఘాల వారు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. తొలుత ఇ-వ్యర్థాలపై ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులకండం కోటేశ్వరరావు, కార్య దర్శులు సంగడి వీర వెంకట సత్యనారాయణ, ఆర్ వి ప్రసాద్ రావు, సుంకర చిన్న బాబు, పలు వర్తక సంఘాల నాయకులు చిన్న బాబు, బివీఎస్ఎస్ హనుమంతరావు, తటవర్తి చౌదరి, బొడ్డు ప్రసాద్ రావు, నల్లం రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్: స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో బాగంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాల యంలో డి ఎం హెచ్ ఓ డా. జి. గీతా బాయి, వారి సిబ్బందిచే శనివారం ప్రతిజ్ఞ చేయించారు.. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఈ వ్యర్ధాలు లేదా

ఎలక్ట్రానిక్ వ్యర్ధాలు సరైన రీతిలో కాకుండా విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ పారవేస్తే వచ్చే నష్టాలను ఎలక్ట్రానిక్ వ్యర్ధాలు అనగా పాడైన కంపూటర్లు, మొబైల్ ఫోన్లు, టీవీలు, బాటరీలు మొదలైనవి పారేస్తే నేల, నీరు మరియు గాలి కలుషితం అయ్యి పర్యావరణాన్ని అనేక మార్పులకు గురిచేస్తాయన్నారు. వీటిని కాల్చినప్పుడు విడుదలయ్యే జ్వాల మరియు విష వాయువులు, సీసం, పాదరసం, కార్డ్మియం, వంటి విషపూరిత పదార్థాలు గాలిలోకి నీటిలోకి మరియు నేలలోకి చేరి వనరులను కలుషితం చేసి ప్రజలకు, జీవులకు అనారోగ్య సమస్యలకు జీవవైవిధ్యానికి నష్టం కలుగజేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నోడల్ ఆఫీసర్ డా. సిహెచ్. భావన, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖదికారి వారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టి.నరసాపురం: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాలని ఎంపిడీఓ జి.మణి కుమారి తెలి పారు. స్థానిక మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి, కంప్యూటర్లు, పరిసరాలను శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేయించారు.

స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర బాబు ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేసి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మణి కుమారి మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోదుగు సునంద, పిఆర్ ఎఇ సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రంలో మూడవ శనివారం రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశా లల్లో, చిరుద్యోగి నుండి, ఉన్నత అధికారి వరకు పరిశుభ్రత చేయాల్సి ఉండగా, పరింపుడి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థినిలతో

పాఠశాల చుట్టూ ఉన్న ప్రాంగణాన్ని చీపురులతో పరిశుభ్రం చేయించారు. పాఠశాల ఆవరణలో ఉన్న వివిధ రకాల చెట్ల నుండి ఎండిన ఆకులు, పువ్వులు నేలపై పడిపోవడంతో, పాఠశాల ప్రాంగణమంతా తుక్కుతో దర్శనం ఇస్తున్న తరుణంలో, విద్యార్థినిలు పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రపరిచారు.

కన్నాపురంలో : స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్, కార్యక్రమంలో భాగంగా మండలంలో కన్నాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో పరిసరా లను పరిశుభ్రత చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల పద్మావతి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే, మన ఆరోగ్యాలు కూడా మెరుగుగా ఉంటాయని, ఆమె

తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా కార్యాలయ సిబ్బందితొ, గ్రామస్తులతో కలిసి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

భీమడోలు : శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర ఈ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా భీమడోలు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను రీ సైక్లింగ్‌కు గ్రామపంచాయతీ చెత్త బండికి అందజేయాలని కోరారు. అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సభలు, ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ చేస్తూ ఈ వేస్ట్ రీసైక్లింగ్ చేయకుండా ఎక్కడ పడితే అక్కడ పడవేసిన, లేదా కాల్చిన వాటిలో వుండే రసాయనాలు వల్ల పర్యావరణానికి, ప్రజాలు ఆరోగ్యానికి ప్రమాదం జరిగే పరిస్థితులు వస్తా యని, తెలిపారు. కార్యాలయాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎ. సుందరి, సురప్పగూడెం గ్రామ పంచాయితీకి

ప్రత్యేక అధికారిగా స్వయంగా పాల్గొని, కార్యదర్శులు అందరితో స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి దేవి, మండల తహసీల్దార్ రమాదేవి,హాజరై ప్రజలకు ఈ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి వివరించారు.

ఉండి : మండల పరిధిలోని మహాదేవపట్నం, ఎన్ఆర్పి అగ్రహారం, ఉండి, పాముల పర్రు, గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల కేశిరెడ్డి గోపాలకృష్ణ, జేవీటి నాయుడు, జమాల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్, ఈ వ్యర్ధాల సేకరణ నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బందితో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేశారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ దివస్, ఈ వ్యర్ధాల, ప్లాస్టిక్ నిర్మూలన వంటి అంశాలపై ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ, నాయుడు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని పేర్కొన్నారు. చెత్త ప్లాస్టిక్ వ్యర్ధాలు ఈ వేస్ట్ ఎక్కడపడితే అక్కడ వేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు చిన్నారావు, గోవిందు, వెంకటేశ్వరరావు, వీఆర్ఏలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

TADEPALLIGUDEM MUNICIPALITY

E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.2422/E1/2023-24 Dated : 17-04-2025

Sl No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Repair of Existing Generator and Engage Hydraulic Excavator-2 Works-2	--	9.38	19-04-2025	26-04-2025

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site https://tender.apeprocurement.gov.in.

Sd/- **Commissioner,**
Tadepalligudem Municipality

పాలకొల్లులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - పాలకొల్లు : పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శనివారం స్వయంగా పారిశుధ్య పనులు చేపట్టారు. పారిశుధ్య కార్మికులతో మమేకమై పెరిగిపోయిన చెత్తను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ పరిధిలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమీప తాగు, సాగు నీరు అందించే పంట కాలువ పొడవునా పేరుకుపోయిన చెత్త చెదారం, వ్యర్థ పదార్థాల గుట్టలను పార, గునపం చేత పట్టి తొలగించే పనులు చేశారు. కార్మికులతో కలిసి ట్రాక్టర్లో ఉత్సాహంగా ఎగుమతి చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా శరీరమంతా చెమటలు కారుతున్నా మంత్రి రామానాయుడు ఏమాత్రం లెక్క చేయకుండా, పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. అక్కడ ఉన్న చిన్నారులతోనే కొద్దిసేపు గడిపి స్వయంగా బిస్కెట్లను తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశుభ్రత కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, అధికారులు లతో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుని అందుకొని ప్రతి నెల మూడో శనివారం జరిగే

కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కోసం కృషి ,పట్టుదలతో స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, ధనాని సూర్య ప్రకాష్, బిరుదు కోట సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సామర్లకోట : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల బాబు అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పట్టణ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీలో స్వచ్ఛతహి కార్యక్రమాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన రాజప్ప, తుమ్మల బాబు మాట్లాడుతూ కాలనీ పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. నగరంలో అపరిశుభ్రతకు ఏ ఒక్కరూ తావు ఇవ్వకూడదన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. మోదీ స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

21న పీజీఆర్ఎస్ : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో 21న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

వ్యర్థాలపై ప్రత్యేక శ్రద్ధ :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అమలాపురం : ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ సురక్షిత పద్ధతుల్లో రెడ్యూస్, రియూజు, రీసైక్లింగ్ (ఆర్ఆర్ఆర్) పద్ధతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని దీనిలో భాగంగా ఈ మూడో శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ రీసైక్లింగ్ విధానాలపై అవగాహనను పెంపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక గడియారపు స్తంభం సెంటర్ వద్ద పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ ఇతివృత్తంతో చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వర్ణాంధ్ర-2047' సంకల్పంలో భాగంగా ప్రభుత్వం ప్రతినెలా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఈనెల 19న మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ నిర్వహణ ఇతి వృత్తంతో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఇ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే చెత్త నుంచి సంపద సృష్టించడం జరుగుతోందని అదే విధంగా త్వరలో చేపట్టబోయే రీసైక్లింగ్ యూనిట్లు ద్వారా విలువైన బంగారం వంటి పదార్థాలను సేకరించి హానికర పదార్థాల నుంచి పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ అనేది ఇ-వ్యర్థాల సేకరణ కేంద్రాల నినాదం కావాలని పేర్కొన్నారు. స్థానిక ఆర్డిఓ కే మాధవి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ డిస్పోజల్‌కు సంబంధించి శాశ్వతమైన విధానం అమల్లోకి రానున్నదని ఆ దిశగా ప్రజలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించి సహకరించాలని సూచించారు. చివరిగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు కే సూర్యనారాయణ రావు, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ కేవివిఆర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర- సీతానగరం: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఎంపిడిఓ ఎమ్ భారతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలా మూడోవ శనివారం 'సస' స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టింది. దీనిలో భాగంగా శనివారం ఏప్రియల్ 19న 'సస'లో ఈ వెస్ట్ వ్యర్థాలు సేకరణ కాన్సెప్ట్ తీసుకోవడం జరిగింది. మండలంలో చినకొండేపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఎమ్ భారతి ముఖ్య అతిథిగా గ్రామ ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు. ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ ఎలెక్ట్రానిక్ వ్యర్థాలు ఇష్టానుసారం బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వలన అవి భూమిలో, నీటిలో కలవడం వలన మనం ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. వాటిని నివారించే క్రమంలో ఎలెక్ట్రానిక్ వ్యర్థాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఈ వెస్ట్ పంచాయితీ పారిశుధ్య కార్మికులు అందించాలని అన్నారు. ఈ స్వచంద్ర స్వర్ణాంధ్రలో ప్రజలు పాత్ర కీలకం అని ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్డీ మూర్తి, వ్యవసాయ శాఖ ఏ ఓ సూర్య రమేష్, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్ ఫోన్ల అందజేత

విశాలాంధ్ర - కాకినాడ : వివిధ కారణాల రీత్యా దొంగలించబడిన, పోగొట్టుకున్న 454 సెల్ ఫోన్లను కాకినాడ జిల్లా పోలీసులు రికవరీ చేసి తిరిగి వాటిని ఆ సెల్ఫోన్ బాధితులకు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అందజేశారు. 77 లక్షల 18 వేలకు పైగా విలువ గల 454 సెల్ ఫోన్లను కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయం లోని సమావేశంలో ఆ సెల్ఫోన్ బాధితులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం 9వ విడతగా 454 సెల్ ఫోన్లతో కలిపి మొత్తం 2551 సెల్ ఫోనలను రికవరీ చేసామని మరో నెలలో మరో 600 వరకు సెల్ ఫోన్ అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ఫోన్ల ఫిర్యాదు కోసం మోబి ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలను ఉపయోగించుకోవడానికి 9490617852 అనే నెంబర్‌కు వాట్సాప్లో హాయ్ లేదా హలో అని మెసేజ్ పంపాలని అలా మెసేజ్ ఇచ్చిన తర్వాత వారికి లింకు వస్తుందని ఆ లింకు నందు పూర్తి వివరాలు నమోదు చేసి ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఎంజేవి భాస్కరరావు, ఏఆర్ శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బి డిఎస్పి సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి ఈశ్వరుడు, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ సన్యాసిరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - పెద్దాపురం : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఏపీయూడబ్ల్యూజేతోనే సాధ్యపడుతుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు కె స్వాతి ప్రసాద్ అన్నారు. జిల్లా నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా శనివారం పెద్దాపురం మరిడమ్మ ఆలయ కాలక్షేప కళ్యాణ మండపంలో జిల్లా హడహక్ కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి సుంకర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై స్పందించే యూనియన్, జర్నలిస్టుల ఐక్యత చాటే అతి పెద్ద యూనియన్ ఏపీయూ డబ్ల్యూజే మాత్రమేనన్నారు. త్వరలో జిల్లా నూతన కమిటీ ఏర్పాటులో భాగంగానే హడహక్ కమిటీ సమావేశం ద్వారా మే మొదటి వారంలోనే జిల్లా నూతన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం జరుగుతుందన్నారు. యూనియన్ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీ ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం వచ్చే నెలలో నిర్వహించే యూనియన్ నూతన కార్యవర్గ ఏర్పాట్లుపై కమిటీలో చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు అంజిబాబు, ఆర్ రాంబాబు, దేవవరపు కృష్ణార్జున్, శ్రీనివాస్, అడపా వెంకట్రావు, సురేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'స్వర్ణ ఆంధ్రా -స్వచ్ఛ ఆంధ్రా'

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శనివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆధ్వర్యంలో 'సస' నిర్వహించి, ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛంద స్ఫూర్తి తో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, మన ప్రభుత్వ కార్యాలయాల్లో వృథాగా ఉన్న ఎలెక్ట్రానిక్ పరికరాలను కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కియోస్కో లలో అందించి తగిన రసీదు తీసుకోవాలని కోరారు. నిరుపయోగంగా ఉండే ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు ఎంతో కీడు కలుగ చేస్తాయన్న సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా కలగాలని, అదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి, కలెక్టరేట్ ఏవో ఆలీ, జిల్లా సర్వే అధికారి బి లక్ష్మీనారాయణ, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది , ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజానగరం : పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, దీనిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని మండల కేంద్రమైన రాజానగరంలో శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. దీనిలో భాగంగా స్థానిక బస్టాండ్ ప్రాంగణం వద్ద ఉన్న చెత్తను తొలగించారు. విద్యార్థులతో కలిసి గాంధీ బొమ్మ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం గురించి సైతం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని, దానిలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆలోచించడం,ఆ దిశగా నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఇకపై ప్రతినెలా మూడో శనివారం అందరం కలిసి స్వచ్ఛ ఆంధ్ర దిశగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జెఏ ఝాన్సీరాణి, తహశీల్దార్ జి.అనంత లక్ష్మీ సత్యవతి దేవి,పంచాయితీ సెక్రటరీ నిమ్మగంటి ప్రసాద్, పి.హెచ్.సి వైద్యులు,వివిధ శాఖల అధికారులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి, నాయకులు కంచుపట్ల రామకృష్ణ, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర కొవ్వూరు : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. శనివారం కొవ్వూరు పట్ట ణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ హై స్కూల్ నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు ఆర్ఆర్ ఆర్ ఈ -వేస్ట్ కలెక్షన్స్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు నేటి నుండే ప్లాస్టిక్ వినియోగం మానాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమైనదని అన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలో ఉన్న ప్లాస్టిక్ చెత్తను మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వాళ్లకి అందించాలని కొవ్వూరు పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్, మండల రెవెన్యూ అధికారి డి దుర్గాప్రసాద్, హౌసింగ్ ఏఈ, పి ఎం ఎం మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది మున్సిపల్ హై స్కూల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో అద్భుత ఫలితాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజీలో సమగ్ర శిక్ష భారతీయ దివ్యంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో భవిత పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ శిబిరాన్ని ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బుచ్చిబాబు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చునని అలాగే దివ్యాంగులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని అన్నారు. హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకొనుటకు గత ప్రభుత్వం ఇచ్చిన 3000 పెన్షన్‌ను కూటమి ప్రభుత్వం 6000గాను 80 శాతం వైకల్యం దాటిన వికలాంగులు, దివ్యాంగులకు 16000 పెన్షన్ వికలాంగులకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం టీంలో భాగముగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయటం వాటిలో విష పదార్థాలు భూమిలో కలిసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు. అందుచేత కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ వేస్టేజ్ రీసైక్లింగ్‌కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత ఎమ్మెల్యే బుచ్చిబాబు చేయించడం జరిగింది. అనంతరం ముమ్మిడివరం కమిషనర్ రవివర్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల వద్ద నుంచి వేస్టేజ్‌ని పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి వేస్టేజ్ వస్తువులను సేకరించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, చెల్లి అశోక్, పి జగ్గరాజు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణ కుమార్, దాట్ల పృథ్వీరాజ్ ,గుద్దటి జమ్మి, సాగిరాజు సూరిబాబు రాజు, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, నగర పంచాయతీ కమిషనర్ పి రవివర్మ, కౌన్సిలర్స్ ములపర్తి బాలకృష్ణ, కట్ట సత్తిబాబు, కడలి నాగు, అడబాల సతీష్ కుమార్, కూటమి నాయకులు గొల్లపల్లి ధర్మారావు, దూడల స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక జీవనశైలితో ప్రకృతి కలుషితం

విశాలాంధ్ర - అనపర్తి : ఆధునిక జీవనశైలికి సంబంధించిన అనేక పదార్థాలు,వస్తువులు వాడటం ప్రకృతిని కలుషితం చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం పందలపాక పంచాయతీ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా లో పాల్గొని ప్రసంగించారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. పోషన్ పక్వాడలో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతం చేసి, చిన్నారులకు అక్షరాభ్యాసం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేతలి సుమ, సత్తి దేవదానరెడ్డి, పలువురు అధికారులు, ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

ఖరీఫ్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కరప : ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు రైతులను ప్రోత్సహించే విధంగా ఖరీఫ్ యాక్షన్‌ప్లాన్ నిర్వహిస్తున్నామని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. కరప మండలం పెద్దాపురప్పాడు గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వీఆర్వో డి భరణి కుమార్, పంచాయతీ కార్యదర్శి పి వీరభద్రరావు, వ్యవసాయ సహాయకులు, వీవో ఏలు, పకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి నలువీదులు తిరుగుతూ రైతులకు అవగాహన కల్పించారు. ఎమ్ టి ధనలక్ష్మి మాట్లాడుతూ పీఎం డిఎస్ విత్తనాలు దండిగా వేయండి పంట దిగుబడులు మెండుగా పొందండి, ఇంటింటా పెరటి తోటలు ఊరంత ఆరోగ్యానికి మేలు, ప్రకృతి వ్యవసాయం పుడమి తల్లికి నైవేద్యం, వంటి నినాదాలతో రైతులలో ప్రకృతి వ్యవసాయం చేసే దిశగా అవగాహన కల్పించారు.

'ఈ - చెక్' డ్రైవ్

విశాలాంధ్ర - కడియం : ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, కడియం మండలంలోని పలు గ్రామాలలో 'ఈ - చెక్' అనే థీమ్ తో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే హాని కరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. గృహాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి సురక్షితంగా జనావాసాలకు దూరంగా పారవేయడం యొక్క ప్రాముఖ్యతను నివాసితులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, ఎంపిడిఓ కె రమేష్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఉపసర్పంచ్ వెలుగుబంటి రఘురామ్, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక రాజకీయ నాయకులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, బుర్రిలంక గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో స్థానిక లక్ష్మి రత్న గణపతి ఆలయం వీధిలో నివాసముంటున్న పంతాల కొండారత్నం, మండెల త్రివేణి కి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతయ్యింది. అగ్ని మాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు. సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేశారు. అగ్ని ప్రమాద బాధితులకు గ్రామ సర్పంచ్ పాతంశెట్టి వెంకట రామారావు (రాంజీ) పదివేలు, నూనె ప్రభు ఐదు వేలు, ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని సర్పంచ్ రాంజీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంజీతో పాటు పంచాయతీ సభ్యులు బోడపాటి రాజేశ్వరి, నరమామిడి సుబ్రహ్మణ్యం, కట్టా శివ, గట్టి సూరిబాబు, పట్టా బాలు, వారా నాగేష్ పాల్గొన్నారు.

సామాజిక పరిస్థితులపై అవగాహన

విశాలాంధ్ర - అనపర్తి : విద్యార్థులకు చక్కని విద్యతోపాటు సామాజిక పరిస్థితుల పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. శనివారం పందలపాక పెద పుల్లారెడ్డి జెడ్పి హైస్కూల్, బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో సిఇసి స్టేట్ టాపర్ ఆర్ లీలా శ్రావణి, ఎంపీసీ కాలేజీ టాపర్ పి దేవిని అధ్యాపకులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి, అభినం దనలు తెలిపారు. ఎంపిపి తేతలి సుమ పలువురు అధికారులు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్తతో సంపద సృష్టించాలి

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామాల్లో చెత్త సేకరణ ద్వారా తడిచెత్తను, పొడిచెత్తను వేరు చేసి ఆ వ్యర్థాల నుంచి ఎరువులను తయారు చేసి సంపద సృష్టించుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి పటంశెట్టి రావి సుభాష్, జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరులో శనివారం పారిశుధ్యం, ఈ-వ్యర్థాలు, చెత్త సేకరణ నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యటన చేసి చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. వీటి ద్వారా గ్రామపంచాయతీలకు ఎటువంటి లాభం చేకూరుతుంది, ఎలా వీటిని నిర్వహించాలో వివరించారు. అనంతరం ఆ కేంద్రంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, సేంద్రీయ ఎరువులను తయారు చేయడం, ఈ-

వ్యర్థాలను సేకరించడం వంటి వాటిని ఎంపీడీవో ఏ రాజు అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకార్, జిల్లా గ్రామ పంచాయతీల అధికారి డి శాంతా లక్ష్మీ, డీఎల్డిఓ రాజేశ్వరరావు, సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, తహాశిల్దార్ కేజే ప్రకాష్ బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కె మోక్షంజలి, డీపీఆర్సీ, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం : ఎంపీడీవో

విశాలాంధ్ర - కరప : స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం కరప మండలం వివిధ పంచాయతీలలో నిర్వహించడం జరిగింది. మండల ఇన్చార్జ్ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులతో ఈ కార్యక్రమాన్ని వివిధ గ్రామాలలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యర్థాలను సేకరించి పర్యావరణాన్ని కాపాడుకుందాం స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామంటూ గ్రామంలో ర్యాలీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ వస్తువులైన ప్లాస్టిక్ వైర్లు, ట్యూబ్ లైట్లు, స్విచ్ బోర్డ్స్ మైకా సంబంధించిన కవర్లు, అన్నింటిని సేకరించి డిస్మాటంటల్ చేసే విధంగా గ్రామ పంచాయతీలలో కార్యదర్శిలు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు వరిజ, బ్రహ్మానందం, పి వీరభద్రరావు, చంద్రకళ, ఉమా మహేశ్వరి, సుబ్బలక్ష్మి, మండల సమైక్య వివోఏలు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ వేస్ట్ సేకరణకు ప్రత్యేక కౌంటర్లు

విశాలాంధ్ర - పెదపూడి/అనపర్తి : పెదపూడి, రామేశ్వరం, గొల్లల మామిడాడలో ఈ వేస్ట్ సేకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఈ వేస్ట్ సేకరించడం జరిగింది. శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఫ్రిడ్జ్, ఫ్యాన్లు, టీవీ, అలారం, గడియారం వేస్ట్ భాగాలను(ఈ వేస్ట్) ప్రత్యేకంగా సేకరించారు. ఈ సందర్భంగా ఈ వేస్ట్ ప్రత్యేక కౌంటర్లను ఎంపీడీవో కొవ్వూరి నరేంద్ర రెడ్డి, తహసీల్దార్ సీతాపతి రావు, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి పరిశీలించి కార్యదర్శులను, సిబ్బందిని అభినందించారు.

రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర - ఆలమూరు : గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని ఆలమూరు మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం రన్‌ఫర్ జీసస్ నిర్వహించారు. ఆలమూరు పెంతెకోస్తు చర్చి దగ్గర నుంచి వినాయకుడి గుడి సెంటర్ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె ఎలీషారాజ్, సెక్రటరీ వై సత్యానందం, ట్రెజరర్ ఎన్ లార్సెన్ పాల్, కె సుందర్‌తో పాటుగా ఫెలోషిప్ సభ్యులు, పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కీర్తిలాల్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

విశాలాంధ్ర- రాజమండ్రి: భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిం దని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుంచి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు వజ్రాభరణాలపై క్యారెట్ కు రూ.20,000 తగ్గింపు పొందవచ్చని, బంగారు ఆభరణాలపై గ్రాము కి రూ. 75 తగ్గింపు పొందవచ్చు అన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరంభాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయ కమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్ధవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు తాము రాయితీలు అందిస్తున్నామన్నారు. ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, వినియోగదారులకు అందించాలన్నదే కీర్తిలాల్స్ కట్టుబాటు, ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగలగడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్ లో అందుబాటులో ఉందన్నారు. దీంతో వినియోగదారులు విలువైన బంగారు, వజ్రాల ఆభరణాల్లో పెట్టుబడి పెట్టుతూ అక్షయ తృతీయ పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అవకాశం పొందుతున్నారని చెప్పారు.

అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ

విశాలాంధ్ర - అనపర్తి : అవగాహనతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జె శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రి ఆవరణలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జె శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ గ్రామాలపై అవగాహన ర్యాలీలు

విశాలాంధ్ర-తాళ్లపూడి : తాళ్లపూడి మండలం లో పలు గ్రామ పంచాయతీల పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భాగంగా తాళ్లపూడి సచివాలయం వద్ద ఈ- వేస్ట్ థీమ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు, విద్యార్థులతో వీధులన్నీ పరి శుభ్రతగా ఉంచాలని, ప్రజలకు అవగాహన కల్పించుతూ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వీరన్న, కె. శ్రీను, ఉప సర్పంచ్ ఏ.జగదీష్, ఎంఆర్పి కె. రవి ప్రకాష్ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, హై స్కూల్ హెచ్ఎం సుబ్బలక్ష్మి, హై స్కూల్ సిబ్బంది, గ్రామస్తులు గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొన్నారు. పెద్దేవం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.సాంబమూర్తి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ నిర్వహించారు. వివిధ గ్రామాల్లో నిర్వహించారు.

ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం : కలెక్టర్

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో సాంకేతిక నిపుణులు అధ్వర్యంలో అధికారులతో కూడిన ఎక్సపెర్ట్ కమిటి క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఆ మేరకు త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు సాంకేతిక పరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శనివారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఇరిగేషన్ రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రూ.10 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ వలన తూర్పు గోదావరి జిల్లాకు ఎంతో ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే సమన్వయ శాఖల, సాంకేతిక నిపుణులతో కూడిన అధికారుల బృందం వాస్తవ పరిస్థితిని అంచనా వేసి నివేదిక అందచేయాలని తెలిపారు. ఇందుకు సాంకేతిక పరమైన అంశాలపై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని పేర్కొన్నారు. ఆర్డీవో , రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు , ఎస్ ఈ ఇరిగేషన్ , జిల్లా వ్యవసాయ అధికారి లతో సమీక్ష చేస్తూ , అభిప్రాయాలు పరస్పరం అందిపుచ్చుకోవడం , నోడల్ ఏజెన్సీస్ బృందం సభ్యులతో చర్చించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఎర్ర కాలువ వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రమాదం నేపధ్యం లో పరిష్కారం కోసం అధికారులు ఇచ్చే సూచన లను అనుసరించి జిల్లా మంత్రి వర్యులుతో చర్చించి , అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత, ఇరిగేషన్ ఎస్ ఈ కే. గోపీనాథ్ , ఈ ఈ ఎం. సుబ్రమణ్యం , ఎర్రకాలువ డి ఈ కే . రమేష్ 2, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు లు పాల్గొన్నారు

పీఎండీఎస్ నవధాన్యాలు సాగుపై అవగాహన

విశాలాంధ్ర-దేవరపల్లి : తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో పీఎండిఎస్ నవధాన్యాలు సాగు అవగాహన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి డివిజన్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిఎండిఎస్ నవధాన్యాలు సాగు పై అవగాహన ఎంతైనా అవసరం ఉంది ప్రతి ఒక్కరు కూడా పచ్చిరొట్ట పంటగా నవధాన్యాలు వేయాలన్నారు. ఎన్ ఎఫ్ ఏసతీష్ మాట్లాడుతూ ప్రతి ఆర్ఎస్కేలో పిఎండిఎస్ కిట్లు

అందుబాటులో వున్నాయన్నారు. ప్రతి ఒక్క రైతులు ఉపయోగించుకోవాలన్నారు. సాగు పై అవగాహన ఎంతైనా అవసరం ఉంది. ప్రతి ఒక్కరు పచ్చిరొట్ట పంటగా నవధాన్యాలు వేయాలన్నారు. అదేవిధంగా తర్వాత ఆదర్శరైతు గద్దేమునేశ్వరావు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క రైతు పిఎండిఎస్ నవధాన్యాలు వేసి భూమిని కాపాడుకోవాలని భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వాటిని భూమిలో కలియదన్నడం లేదా పశు గ్రాసంగా ఉపయోగించుకోవచ్చు ననానరు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుల ఎభాస్కరావు ఆర్గానిక్ చేసే రైతులకు సన్మానం చేయటం జరిగింది. గద్దేమునేశ్వరావు మర్రి వెంకటేశు బేతాళ అచ్చియ్య గంగవరపుశ్రీనివాస్ నూతల పాటి వెంకటేశులను ఘనంగా సత్కరించారు. సచివాలయం సిబ్బంది. అచ్చమ్మ మహిళా పోలిష్ సుమా మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. ఎన్ ఎఫ్ ఏసతీష్, డివిజన్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ విజయలక్ష్మి. కృష్ణ. సీతాదేవి.ప్రకాష్ రైతులు. పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మన బాధ్యత

విశాలాంధ్ర - నిడదవోలు : చెత్తను తొలగించిడంతో పాటు ప్లాస్టిక్ రహిత పట్టణంగా నిడదవోలును తీర్చిదిద్దడం ద్వారా రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రగా మార్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి కృష్ణవేణి ఆధ్వర్యంలో స్థానిక ఐ లవ్ యు నిడదవోలు సెంటర్ వద్ద శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త, వ్యర్థాలను తొలగించడం, పరిసరాల శుభ్రత, పర్యావరణ పరిరక్షణ,ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు. పురపాలక సంఘ సిబ్బంది, పోలీస్ అధికారులు, మెప్మా సిబ్బంది, కూటమి నాయకులతో

సమిష్టిగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ మారుతున్న జీవన విధానంలొ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. కమిషనర్ టి కృష్ణవేణి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం ద్వారా ప్రజల్లో కొంత అవగాహన కలుగుతుందని, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానే కాటన్, జ్యూట్ బ్యాగులు ఉపయోగించాలని కోరారు.

చక్కటి విద్యే నిజమైన ఆస్తి : తిరుమలరావు

విశాలాంధ్ర - రాజానగరం : పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి అంతస్తు, బంగారాలు,గృహాలు కంటే చక్కటి విద్యే నిజమైన ఆస్తి అని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. మండలంలోని కానవరంలోని గాయత్రీ విద్యాసంస్థలు నందు విద్యాసంస్థల చైర్మన్ వివివిఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్ దేవీ బంగారం అధ్యక్షతన శనివారం జరిగిన 11వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యాలయాల్లో తమ చిన్నారులను చేర్పించే ముందు ఆ పాఠశాల చరిత్ర గుర్తించాలని, గాయత్రి విద్యాసంస్థలు అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యానందిస్తున్నారని కొనియాడారు. విద్యార్దులు వారి జీవితంలో ఉన్నతంగా స్థిరపడ్డానికి ఉపాధ్యాయులుతో పాటుగా తల్లిదండ్రులు సమయం కేటాయించాలని సూచించారు. గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి తమ చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలని, అటువంటి విద్యార్దులకు

క్రమశిక్షణ నిబద్దత చిత్తశుద్ధి అలవాటై జీవితంలో మంచి పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో అతి తక్కువ ఫీజులతో విద్యాసంస్థలను నడపటం చిన్న విషయం కాదని గాయత్రి విద్యాసంస్థల ఉద్దేశించి ప్రసంగించారు. పేరుకే మారుమూల ప్రాంతాల్లో విద్యాసంస్థలు ఏర్పాటు చేసి ఇటీవలే విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో బైపీసీ విభాగంలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు.సభాధ్యకులు విద్యాసంస్థలు చైర్మన్ వివివి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా విద్యాపరంగా నియమ నిబంధనలు పాటిస్తూ విద్య ప్రమాణాలను కాపాడుతూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు.దీనిలో భాగంగా తమకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచిన బైపీసి విద్యార్ది నర్మదా, ఆమె తల్లిదండ్రులును అతిథిగా విచ్చేసిన మల్లడి అమ్మిరెడ్డి సత్కరించి మెమంటో అందజేయుగా, ఇంటర్ ప్రథమ ఏడాది కి చెందిన వి.ప్రియఅక్షయ అనే విద్యార్ది కి శ్రీరామాపురం ఎంపీపీ యూపీ పాఠశాల విశ్రాంతి ఉపాద్యాయులు జి.వెంకట రెడ్డి మెమెంటో అందజేశారు. తొలుత అతిధులను వేద పండితులు సమక్షంలో ఆశీర్వాదాలు అందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు ప్రిన్సిపాల్ దేవి బంగారం,కోరుకొండ సృజన స్కూల్ కార్సొండెంట్ ఎస్.షణ్ముక్, అధ్యాపకులు కె.గోపాల కృష్ణా, ఉపాద్యాయులు, విద్యార్ధులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర - సామర్లకోట : సర్వమానవాళిని విమోచించుటకు పరమ నుండి భువికి దిగివచ్చి శాంతి సందేశాలు అందించి సిలువలో ప్రాణం పెట్టి మూడవ దినమున తిరిగి లేచిన వ్యక్తి యేసు క్రీస్తు అని సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ టి బ్లెస్సింగ్ అన్నారు. శనివారం ఉదయం పాస్టర్ బ్లెస్సింగ్ అధ్యక్షతన సామర్లకోట సిబియం హైస్కూల్ నుంచి బ్రౌన్‌పేట సెంటర్ మీదుగా పాత పోలీస్ స్టేషన్, బళ్ళ మార్కెట్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, స్టేషన్ సెంటర్,మఠం సెంటర్, మెహర్ కాంప్లెస్, ప్రభుత్వ ఆసుపత్రి సెంటినరి బాప్టిస్ట్ చర్చి వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రన్ ఫర్ జీజస్‌లో ముఖ్య అతిధిగా సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ టి బ్లెస్సింగ్, కార్యదర్శి పాస్టర్ కె జయబాబు, ట్రెజరర్ పాస్టర్ వై కరుణ కుమార్, ఉపాధ్యక్షులు రెవ పి తిమోతి, రెవడా వి జాన్, రెవడా పి ఆనంద్ బాబు, రెవ యంఎ జేమ్స్ వివిధ సంఘాల నుండి భారీ ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

ఓటర్ల సంఖ్య హేతుబద్ధీకరణకు చర్యలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య హేతుబద్ధీకరణ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకు సంబంధించి రాజకీయ పార్టీలు తమ వంతుగా సహకారం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోనీ స్థానిక డీ ఆర్ వో ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 1581 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 1168 కేంద్రాల్లో 1200 మందికి కంటే తక్కువ ఓటర్లు ఉండగా, మిగిలిన 413 పోలింగ్ కేంద్రాల్లో 1200 పైబడి ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీటిని హేతుబద్ధీకరణ ప్రక్రియ ద్వారా సమాంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం రాజకీయ పార్టీల సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 16,21,164 మంది ఓటర్లు ఉండగా వాటిలో పురుషులు 7,91,179, మహిళలు 8,29,889 మంది, ఇతరులు 96 మంది ఉన్నారని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు అప్ కె.సంతోష్ కుమార్, వైఎస్సార్ సీపీ టి.దేవదానం , సిపిఐ ఎమ్ పి.రామకృష్ణ, టిడిపి ఎం.శివ సత్యప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ శాస్త్రి , సహాయకులు అప్పారావులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి వాకర్స్ చిరు సత్కారం

విశాలాంధ్ర - కరప : కరప గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి అతి నిరుపేద కుటుంబంలో జన్మించి చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో తిమ్మాపురం స్టేషన్ నందు పనిచేస్తున్న కరప గ్రామానికి చెందిన బొల్లం రెడ్డి వీర వెంకట సత్యనారాయణ భాగ్యలక్ష్మి చదివించేందుకు రెండు సంవత్సరాలు దత్తత తీసుకుని కాలేజీ ఫీజులు చెల్లించి ఆదుకున్నారు. సహాయాన్ని అందిపుచ్చుకుని భాగ్యలక్ష్మి ఇంటర్ పరీక్షలలో 950 మార్కులతో తృతీయ స్థానంలో నిలవడంతో కరప వాకర్స్ అందరూ చిరు సత్కారం చేసి అభినందించారు. మరిన్ని ఉన్నత చదువులు చదవాలని భవిష్యత్తులో ప్రయోజకరాలు కావాలని దీవించారు.ఈ కార్యక్రమంలోతాతీలు, పండు, జగ్గారావు, సూర్యప్రకాశ్, సూర్యచంద్రరావుపాల్గొన్నారు.

చక్కెర వ్యాధిపై అవగాహన ఉండాలి : చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి ఒక్కరూ మధుమేహ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి ఈ షుగర్ పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. హెల్త్ అవేర్ సంస్థ పిఎన్జి కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్, న్యూరోపతి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు, పాదాలు న్యూరోపతి పరీక్షలు నిర్వహించారు.. శనివారం కాలేయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆ సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పీ అండ్ జీ కంపెనీ ప్రతినిధులు నాగమణి శ్యామల భవాని దుర్గ హెల్త్‌అవేర్ కోశాధికారి పద్మావతి పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా వాట్సాప్ గవర్నెన్స్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా ప్రజలకు చేరవేసే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 నెంబర్ ను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక వైటీసి ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో వాట్సల్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింతగా చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ '95523 00009' నెంబర్ ద్వారా తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరి సెల్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009ను తప్పనిసరిగా ఫీడ్ చేసుకుని మాత్రమే ఇళ్ళకి వెళ్లాలని కోరారు.

ప్రభుత్వం అందచేస్తున్న అన్ని రకాల సేవలు మీ సెల్ ఫోన్లు ద్వారా పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా వాట్సాప్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లులో రూ.కోట్ల రూపాయల నిధులతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయని, ప్రజల అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా తాను పని చేస్తున్నానని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం రూ.1కోటి ఇరవై లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పదో వార్డు జి ప్లస్ వన్ కాలనీలో 40 లక్షలతో మంచినీటి సరఫరా పైపులైన్ పనులకు, 9వ వార్డు ఆదిత్య కాలనీలో 8.30 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు అదేవిధంగా వివిధ నిర్మాణ పనులకు కుటమి నాయ కులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వ రరావు, యర్రంశెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, శిడగం సురేంద్ర, బత్తుల మేరీ నిర్మల కుమారి, ఆనంద్, పిసిని రాము పాల్గొన్నారు.

స్థానిక క్రిస్టియన్ పేటలో ప్రజల మధ్య నిర్వహించిన ఈ సమీక్షలో అధికారుల నుంచి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి చింతలపూడి మండలంలో ఉన్న సాగునీటి చెరువులకు గోదావరి జలాలు అందించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం శనివారం సీపీఐ పట్టణ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న సాగునీటి చెరువులకు గోదావరి జలాలు అందించాలన్నారు. ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.40 లక్షల నష్టపరిహారం యివ్వాలని, కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సంబంధించిన కోర్టు క్లియరెన్స్ ప్రభుత్వం సర్వే తీసుకుని నష్టపరిహారం చెల్లించి పరిష్కరించాలని కోరారు. దీని ద్వారా మెట్ట ప్రాంతంలో ఉన్న రైతాంగం అభివృద్ధి చెందుతారన్నారు. ఈ వేసవిలో ఇరిగేషన్ అధికారులు చెరువులను అభివృద్ధి చేయాలని పూడికలు తీయాలని, తూముల మరమ్మతులు అలుగులు మరమ్మతులు చేపట్టాలని, చెరువులు లోతుగా తవ్వడం ద్వారా నీటిని నిల్వ చేయాలని కోరారు. నీరు నిల్వ చేసిన కారణంగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. చెరువులను అభివృద్ధి చేయడంతో పాటు సమగ్ర సర్వే చేసి ఆక్రమాలను

తొలగించాలని, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు కేటాయించాలని, కనీస వేతనం రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేసారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధి కూలీల వేతనాలని విడుదల చేయాలని, పనిచేసే ప్రదేశంలో కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు టీవీఎస్ రాజు, సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు, మండల సహాయ కార్యదర్శి దొంత కృష్ణ, మండల కౌన్సిల్ సభ్యులు బోడ వజ్రం,ముళ్ల గిరి నాగేశ్వరరావు, ఎస్.కె.మస్తాన్, టి.మాణిక్యా లరావు, ఎస్.కె. జానీ, ఎస్.కె. కాలేషా, ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు

విశాలాంధ్ర - కొత్తపేట : ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్న ప్రతి నెల మూడవ శనివారం థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలిసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు. అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ వేస్టేజ్ రీసైక్లింగ్‌కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి: పెనుగొండ

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునరుజ్జీవన ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఐడియల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు స్థానిక ఐడియల్ కళాశాల సెమినార్ హాలులో శనివారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్ దా టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం కొద్ది కాలం బాగా నడిచిన గ్రంథాలయాలు వాటికి వచ్చే ఆదాయాన్ని స్థానిక సంస్థలు ఇంటిపన్నులో గ్రంథాలయ సెస్ వసూలు చేసి వారికి జమచేయక గ్రంథాలయాలకు పుస్తకాలు కొనుగోలు, సిబ్బంది నియామకం లేక, భవన నిర్మాణాలు లేక అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు కల్పించి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్ని జానకిరామచౌదరి, భాస్కరరామం, పెండ్యాల కామేశ్వరరావు, శివరామకృష్ణ, తోకల ప్రసాద్, యుఎన్ఎన్ రెడ్డి, రాజగోపాల్, వక్కలంక రామకృష్ణ, ఎం శ్రీనివాస్, కె కిషోర్, రాజు, స్టీవెన్ రాజు, వి నాగేశ్వరరావు, అయ్యన్న చౌదరి, గోపి, సిరి, భవాని, నానిబాబు, లక్ష్మి, చలపతి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సంబరాలకు బుద్ధచంద్రదేవ్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర - కొత్తపేట : మే నెలలో ఏలూరులో జరగబోయే ప్రపంచ తెలుగు సంబరాలకు కొత్తపేటకు చెందిన బుద్ధ చంద్రదేవ్‌కు ఆహ్వానం వచ్చినట్లు ఆయన తెలిపారు, విద్యారత్న, సాహితీరత్న, ఉత్తమ గురు శిఖామణి (అంబేడ్కర్ ఫెలోషిప్ అవార్డ్) బిరుదులు పొందిన స్థానిక అద్దంకి రాజ్యలక్ష్మమ్మ మెమోరియల్ ప్రియదర్శిని బాలవిహార్ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్రదేవ్‌ను ఏలూరులో మే 10, 11 జరగబోయే ప్రపంచ తెలుగు సంబరాలకు ఆహ్వానించారు. ఈ మహాసభలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేకమంది లబ్ధప్రతిష్టులైన కవులు, కళాకారులు హాజరుకాబోతున్నారు. కళారత్న డా కత్తిమండ ప్రతాప్ సారథ్యంలోని అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఈ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు నిర్వహిస్తున్నదని దేవ్ తెలియజేశారు.

ప్రజా ప్రతినిధులను విస్మరించిన అధికారులు...!

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను విస్మరించడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. శనివారం ఏలూరు నగరంలో జిల్లా అధికారులు పాల్గొన్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి నగర మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్లు, సంబంధిత కార్పొరేటర్లకు కనీస సమాచారం అందించలేదని ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర డిప్యూటీ మేయర్లు పప్పు ఉమా మహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని, 2వ డివిజన్ కార్పొరేటర్ జున్నూరి కనక నరసింహారావు, 34వ డివిజన్ కార్పొరేటర్, ఎర్రంశెట్టి సుమన్ లు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేషన్ డిప్యూటీ మేయర్లు స్వయంగా ఫిర్యాదు చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. నగర ప్రథమ పౌరురాలుతో పాటు డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లకు ఎటువంటి సమాచారం అందించకపోవడంతో విచారించదగిన విషయం అంటూ మనస్థాపానికి గురైన వారంతా అధికారుల తీరుపై మండిపడుతు న్నారు. నగరంలోని 2, 34 డివిజన్లలో స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్యక్రమం నిర్వహించినప్పటికీ కనీసం ఆ డివిజన్ కార్పొరేటర్లకు సైతం సమాచారం అందించక పోవడం ఏమిటంటూ ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు పాల్గొంటున్న కార్యక్రమానికి కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించకపోవడం వల్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

ఆధునిక పరిజ్ఞానం అవసరం

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ప్రజల రక్షణలో పోలీసు విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ప్రస్తుత కాలంలో అత్యంత కీలకంగా మారిందని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో భాగంగా ప్రముఖ సంస్థ అవంతి ఫీడ్స్ అధినేత అల్లూరి ఇంద్ర కుమార్ సుమారు రూ. 8 లక్షల విలువ గల అధునాతన డ్రోన్‌ను శని వారం ఏలూరు లోని జిల్లా పోలీస్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో ఏలూరు రేంజ్ ఐజి జీవీజీ.అశోక్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్ర తలకు విఘాతం కలగకుండా అసాంఘిక కార్యక్రమాల నిరోధానికి, మహిళల భద్రతకు ఈ డ్రోన్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. అవంతి ఫీడ్స్ సంస్థ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతను గుర్తించి పోలీసు విభాగా నికి ముఖ్యమైన వనరులను అందించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల భాగస్వామ్యం, సహకారంతో పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని

చెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి డ్రోన్ కెమెరాను పోలీస్ శాఖకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. నేటి ఆధునిక యుగంలో నేరస్తులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలకు పాల్పడటం జరుగుతుందన్నారు. అదే రీతిన పోలీస్ శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు, ఏలూరు డిఎస్పి డి. శ్రావణ్ కుమార్, పోలవరం డిఎస్పి ఎం. వెంకటేశ్వరరావు, ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, పోలవరం ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్, కొయ్యలగూడెం ఎస్సై చంద్రశేఖర్, ఏలూరు టూ టౌన్ సీఐ అశోక్ కుమార్, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, అవంతి ఫీడ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.